జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 7-8-2025 పేజీలు : 9

## తల్లిపాలతో రోగ నిరోధక శక్తి

### పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

2 లో..




# బోనస్ రాకపాయె



సిరిసిల్ల, ఆగస్టు 7 :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరి నాట్లు చివరి దశకు చేరుకుంటున్నాయి. వానాకాలం సీజన్లో పెట్టుబడికి ఉపయోగపడుతుందని భావించిన రైతులకు సన్న రకం ధాన్యం బోనస్ డబ్బులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ధాన్యం విక్రయించి రెండు నెలలు గడుస్తున్నా సన్న రకం ధాన్యం బోనస్ డబ్బుల జాడే లేదు. మరోవైపు రైతులకు వరిసాగు భారంగా మారింది. ఒకవైపు వానాకాలం పంటల సాగు పెట్టుబడి పెరిగింది. దీనికి తోడుగా ఎరువుల ధరలు కూడా పెరగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో పంటల సాగుకు ఉపయోగపడుతుందని సన్నరకం వైపు మొగ్గు చూపిన రైతులకు సకాలంలో బోనస్ డబ్బులు రాకపోవడంతో ఆవేదన మిగిలిస్తోంది. జిల్లాలో ఇప్పటికే వానకాలం సీజన్లో 1.84 లక్షల ఎకరాల వరి సాగులో 1.45 లక్షల ఎకరాలు నాట్లు వేసుకున్నారు. నాట్లు చివరి దశకు వచ్చిన యాసంగికి సంబంధించిన సన్న రకం ధాన్యం బోనస్ డబ్బులు మాత్రం రావడం లేదు. అయినా జిల్లా రైతులు సన్నరకం వైపు మొగ్గు చూపుతున్నారు.

# విద్యార్థులకు జీవన నైపుణ్యాలు నేర్పించాలి

### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### కేజీబీవీలకు కుట్టు మిషన్ల పంపిణీ



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06, (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జీవన నైపుణ్యాలు నేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని సప్తగిరి కాలనీ కేజీబీవీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోని 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు 2 చొప్పున కుట్టు మిషన్లు, 11 మోడల్ స్కూల్ బాలికల హాస్టళ్లకు రిఫ్రిజిరేటర్లు, దోమల నియంత్రణ పరికరాలు అందజేశారు. విద్యార్థులకు కుట్టు మిషన్ల శిక్షణ నేర్పించేందుకు ఇన్స్ట్రక్టర్ లను నియమించినట్లు పేర్కొన్నారు. సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఒకేషనల్ కోర్సులో భాగంగా ప్రాథమిక అంశాలు నేర్పించాలన్నారు. అనంతరం స్టోర్‌రూమ్, వంటగది పరిసరాలు కలియ తిరుగుతూ సరుకుల నాణ్యతను పరిశీలించారు.

మిగతా 3లో...

## పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి

గత ప్రభుత్వం హయాంలో పేదలకు స్కీం పేరుతో స్కాం కు పాల్పడ్డారు:కేకే మహేందర్ రెడ్డి

పాడి పశువులతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మిగతా 2లో...



# పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి

**గత ప్రభుత్వం హయాంలో పేదలకు స్కీం పేరుతో స్కాం కు పాల్పడ్డారు:కేకే మహేందర్ రెడ్డి**

**పాడి పశువులతో పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలి:జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




**తంగళ్ళపల్లి ఆగస్టు 6(ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ ^మార్ ఝా, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని అన్నారు.పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని కలెక్టర్ జిల్లా వెటర్నరీ అధికారిని ఆదేశించారు. నేడు 14 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 2 చొప్పున 28 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు టైమ్ పడుతుందని అన్నారు. సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని తెలిపారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని ,పశువుల ద్వారా ప్రతిరోజు 2000 రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు అభినందనలు తెలిపారు. అనంతరం సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వర్షా కాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని , వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసి పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు స్కీం పేరుతో స్కాం లకు పాల్పడ్డారని అన్నారు.ప్రభుత్వ పథకం ద్వారా అందించే బర్రెలకు ఆరోగ్యపరంగా, బీమా, వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని అన్నారు.సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి మాట్లాడుతు పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని లక్ష్యంతో పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని , లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. పశువులకు అందించే గడ్డి ఆహారంలో ఎటువంటి కెమికల్ వాడవద్దని, సిరిసిల్ల లో పాలు అమ్ముకోవాడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డి డబ్ల్యు ఓ లక్ష్మీ రాజ్యం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న,ఎంపీడీవో లక్ష్మీనారాయణ , ఏ ఎం సి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06, (ప్రజాజ్యోతి)**
తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని.. పుట్టిన శిశువుకు తప్పనిసరిగా గంటలోపు ముర్రుపాలు తాగించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ వైద్య కళాశాల విద్యార్థులు తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు, గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణులు, తల్లులను ఉద్దేశించి మాట్లాడారు.శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని




సిబ్బందిని ఆదేశించారు. ఏ స్కానింగ్ ఎప్పుడు చేస్తారో, ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఇస్తారో అవగాహన కల్పించాలని సూచించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. శిశువుకు తప్పనిసరిగా ఏడాది పాటు పాలు ఇవ్వాలని తల్లులకు సూచించారు. మూఢనమ్మకాలకు దూరం ఉండి వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెండెంట్ వీరారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్ఎంవో నవీన, సనా, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 06, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.నగరంలోని మదీనా కాంప్లెక్స్ లో గల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. అనంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ), అశ్విని తానాజీ వాకాడే (స్థానిక సంస్థలు), నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, డీఇఓ చైతన్య జైనీ ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**గోదావరిఖని , ఆగస్టు 5(ప్రజా జ్యోతి)**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయంశంకర్ ముద్దు వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్జి1 జిఎం డి.లలిత్ కుమార్ హాజరై జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం జిఎం మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలుగు,ఉర్దూ,హిందీ,ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని,తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారన్నారు.నీరు,నిధులు,నియమాకాలు సాదించుకోవాలని అహర్నిషలు పోరాటం చేసిన మహానుభావుడని తెలిపారు.1969 తెలంగాణ ఉద్యమంలోనూ,అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు.విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఆంజనేయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి కుమార్,ఎఐటియుసి జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు,సీనియర్ పిఒ హనుమంత రావు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

**కొనరావుపేట: ఆగస్టు:6(ప్రజా జ్యోతి)**





తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసేందుకే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఊరురా అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు మండలంలోని పల్లిమక్త మామిడిపల్లి గ్రామాలలో బాలింతలకు గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు తల్లికి వచ్చే మొదటి పాలు పసుపు రంగులో ఉంటాయని పాప పుట్టిన వెంటనే ఆ పాలను పట్టించాలని అన్నారు తల్లిపాలు పట్టించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఆయాలు గర్భిణీను బాలింతలు పాల్గొన్నారు

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**చొప్పదండి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ వద్ద బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా 320జి మొదటి ఉపగవర్నర్ మోర భద్రేశం హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు సేవ చేయడం మాత్రమే కాకుండా ఆరోగ్య పరమైన క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. వైద్య శిబిరంలో 70 మంది కి పరీక్షలు నిర్వహించగా 30 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తొడుపునూరిసత్యనారాయణ, రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, జోన్ చైర్మన్ చింతల రవి , సెక్రటరీ సిరిపురం రాజు, ప్రోగ్రాం చైర్మన్ మామిడి రాజేష్ పవార్ క్యాబినెట్ సభ్యులు, కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణ హరి, పెద్ది లక్ష్మికాంతం,తొడుపునూరి లక్ష్మయ్య, వల్లాల జగన్, దూస రాము, తాటిపెల్లి సందీప్, తాటి పెల్లి శివ కుమార్ , రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు.

# 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు6 (ప్రజాజ్యోతి)



ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్క పల్లి గ్రామంలో నివాసం ఉంటున్న కోనరావు పేట మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన నర్రావుల కొమురయ్య తన గుడిసెలో 10 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం కలిగి వుండటంతో పట్టుకొని బియ్యం ను స్వాదీనం చేసుకొని కొమురయ్యను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి పేట ఎస్ ఐ కె.రాహుల్ రెడ్డి తెలిపారు.పట్టుకున్న పది క్వింటాళ్ల బియ్యం విలువ 10 వేల రూపాయలు ఉంటుందని ఎస్ ఐ తెలిపారు.

# విద్యార్థులకు జీవన నైపుణ్యాలు నేర్పించాలి

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - కేజీబీవీలకు కుట్టు మిషన్ల పంపిణీ**



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06, (ప్రజాజ్యోతి)

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జీవన నైపుణ్యాలు నేర్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని సప్తగిరి కాలనీ కేజీబీవీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలోని 14 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు 2 చొప్పున కుట్టు మిషన్లు, 11 మోడల్ స్కూల్ బాలికల హాస్టళ్లకు రిఫ్రిజిరేటర్లు, దోమల నియంత్రణ పరికరాలు అందజేశారు.విద్యార్థులకు కుట్టు మిషన్ల శిక్షణ నేర్పించేందుకు ఇన్స్ట్రక్టర్ లను నియమించినట్లు పేర్కొన్నారు.సౌకర్యాలు సద్వినియోగం చేసుకొని విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఒకేషనల్ కోర్సుల్లో భాగంగా ప్రాథమిక అంశాలు నేర్పించాలన్నారు.అనంతరం స్టోర్‌రూమ్, వంటగది పరిసరాలు కలియ తిరుగుతూ సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవనిహెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే మాట్లాడుతూ.. క్రమ శిక్షణతో మెలుగుతూ సమయం వృథా చేయకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, జిల్లా బాలికల అభివృద్ధి అధికారిని కృపారాణి, అధికారులు పాల్గొన్నారు.

# శ్రమజీవి పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం

ఎల్లారెడ్డిపేట ,ఆగస్టు 6 ప్రజా జ్యోతి



ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 24 ఇటుకలు!ఒక స్లాబు కాదురెండోది కాదు మూడవ స్లాబు పైకి!ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో ప్రజా జ్యోతి కెమెరా కంటపడింది ఇటుకలను భుజాలపై మోస్తూ కష్టానికి మారుపేరు అయిన శ్రమజీవి శ్రమిస్తున్న దృశ్యం ప్రతి ఒక్కరి గుండెను తాకుతోంది. ఆధునిక యాంత్రికత ఉన్న ఈ రోజుల్లోనూ, శరీర శ్రమతో జీవనాధారం నడుపుతున్న ఈ కూలీ దృశ్యం సమాజానికి గమ్యాన్ని గుర్తుచేస్తోంది.పని తీరుతో పాటు పట్టుదల, ఓర్పు, జీవన పోరాటానికి ఈ చిత్రం నిలువెత్తు నిదర్శనం.

# వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం

**గురువారం నుంచే ఫల పంచామృత అభిషేకాలు, మంగళద్రవ్యాభిషేకాలు ప్రారంభం**

**శుక్రవారం ఉదయం దేవాలయంలో మహాహారతి, ప్రత్యేక పూజలు, సాయంత్రం వరలక్ష్మి వ్రతం**



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06, (ప్రజాజ్యోతి)

కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యభిషేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం - వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# అభాగ్యులను, మతిస్థిమితం లేని వారిని గుర్తించాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 06, (ప్రజాజ్యోతి)

కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, ప్రధాన కూడళ్ల వద్ద ఉండే అనాథలు, అభాగ్యులు, మతి స్థిమితం లేని వారిని, కుటుంబ సభ్యులకు దూరమైన వారిని గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. వారిని హైదరాబాద్ లోని ఎన్జీవోలకు అప్పగించాలని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నగరపాలిక కార్యాలయంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలాంటి వ్యక్తుల నుంచి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రాత్రిళ్ళు రోడ్లపై తిరగకుండా వారికి తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలన్నారు.వారి వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిఅప్పగించాలన్నారు.



అనాథలను వారికి అండగా నిలిచే ఎన్జీవోలకు అప్పగించి బాగోగులు చూడాలని సూచించారు.సమావేశంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, సీఐ రవీందర్, మెప్మా పీడీ వేణుమాధవ్ రెడ్డి, డీడబ్ల్యూఓ కార్యాలయ సిబ్బంది, వీబీ ఫౌండేషన్ నిర్వాహకులు వీరమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి డా.రజిత



కొనరావుపేట:ఆగస్టు.6(ప్రజా జ్యోతి)

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డా:రజిత బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల నేపథ్యంలో తీసుకుంటున్న ముందు జాగ్రత్తలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ స్థాయిలో ఫీవర్ సర్వే నిర్వహించి, ప్రతి ఇంటినీ సందర్శించి వివరాలు నమోదు చేయాలని, అలాగే డ్రై డే లు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను స్వయంగా పరిశీలించరూ సిబ్బంది పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా:అనిత, మండల వైద్యాధికారి డా. వేణుమాధవ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణమూర్తి, హెల్త్ అసిస్టెంట్ లింగం, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కే. రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, యువత ముఖ్యంగా విద్యార్థులు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వాట్సాప్ ద్వారా పంపే %ూాఖ% ఫైళ్లలో వచ్చే మోసాలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు (జాబ్ ఫ్రాడ్), డిజిటల్ అరెస్టులు, లోన్ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ స్కాములు మొదలైన అంశాలపై వివరణ ఇచ్చారు. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఎలా సురక్షితంగా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

**అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి**



**తంగళ్ళపల్లి ఆగస్టు 6: (ప్రజా జ్యోతి)**

తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి లోని ఎస్ ఎస్ గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. తంగళ్లపల్లి మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. వీటి ద్వారా పేదలకు రేషన్ అందుతుందన్నారు. మండలంలో నూతనంగా 1397 కొత్త కార్డులు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో 2224 మంది కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసి అందిస్తున్నామని అన్నారు. పజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ , ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కే కే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటి అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణ మాఫీ, 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి కింద క్యాంటీన్లు, మిల్క్ పార్లర్, ఆర్ టీ సీ బస్సులు, పెట్రోల్ బంక్, ఫెర్టిలైజర్ దుకాణాలు ఇతర స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి డబ్ల్యు ఓ లక్ష్మీరాజ్యం తహసిల్దార్ జయంత్ , ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, ఎ ఎం సి డైరెక్టర్ లు ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆరేపల్లి బాలు, పొన్నాల పరుశురాం, ఆర్ ఐ దినేష్, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు మధ్యాహ్న భోజన కార్మికుల అరెస్టు

**కోనరావుపేట:ఆగస్టు.6(ప్రజా జ్యోతి)**

మధ్యాహ్న భోజన కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సిఐటియు నాయకులు ఖండించారు ప్రజాస్వామ్యబద్ధంగా,నిరసన, ధర్నా చేసుకునే హక్కు లేకుండా ప్రభుత్వాలు అణి చి వేత ధోరణి ఏదైతే ఉందో ప్రభుత్వాలు మానుకోవాలని అన్నారుకార్మికులు ధర్నా చేసే హక్కులను కాలరాస్తున్నారాని అన్నారురాజన్న సిరిసిల్ల జిల్లా లో మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర సీఐటీయూ పిలుపులో భాగంగా చలో హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి వెళుతున్న క్రమంలో ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు అలాగేకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చేముందు మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి వాగ్దానం ఇచ్చి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలలు కావస్తున్న కూడా ఆ దిశగా అమలు చేయడం లేదని అదే సందర్భంలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, కోడిగుడ్ల బిల్లులు, గౌరవేతనం, నెలల తరబడి రాకపోవడం వల్ల మధ్యాహ్న భోజన



కార్మికులు ఆర్థికంగా నలిగిపోతున్నరాని ఈ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల విషయంలో సానుకూలంగా స్పందించకపోవడం వల్ల 6, తేదీన చలో హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి వెళు తున్నటువంటి కార్మికులను , నాయకులనుముందస్తు అరెస్టు చేయడాని తీవ్రంగా తప్పు పట్టడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా సీఐటీయూ అధ్యక్షులు ఎగమాటి ఎల్లారెడ్డి ని అలాగేమధ్యాహ్న భోజన కార్మికులను వెంటనే విడుదల చేయాలని అలాగే తక్షణమే ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పూర్తిగా నెరవేర్చాలనిమధ్యాహ్న భోజన రంగం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు

## చలో బీసీ ధర్నాలో పాల్గొన్న సిరిసిల్ల కాంగ్రెస్ నాయకులు

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):**

ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం నిర్వహించిన "చలో బీసీ" ధర్నాలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈ ఉద్యమం ప్రారంభమైందని, త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో తెలంగాణ బీసీ బిడ్డలు విజయం సాధించడం ఖాయం అని నర్సయ్య పేర్కొన్నారు. ఈ ధర్నాలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, చక్రధర్ రెడ్డి, వీర్నపల్లి మండల అధ్యక్షుడు భూతా శ్రీనివాస్, ఓరగంటి నర్సయ్య, బాలకృష్ణ, శేఖర్, జీవ రామకృష్ణ, గోనే ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కే. రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, యువత ముఖ్యంగా విద్యార్థులు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాట్సాప్ ద్వారా పంపే %ఘ్రాఖ% ఫైళ్లలో వచ్చే మోసాలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు (జాబ్ ఫ్రాడ్), డిజిటల్ అరెస్టులు, లోన్ మోసాలు, ఇన్వెస్ట్‌మెంట్ స్కాములు మొదలైన అంశాలపై వివరణ ఇచ్చారు. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఎలా సురక్షితంగా ఉపయోగించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి

**కాంగ్రెస్ కార్యాలయంలో ఘన నివాళి**

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు6 (ప్రజాజ్యోతి)**



ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎల్లారెడ్డిపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బాబు, ఎడ్ల రాజ్ కుమార్, షేక్ నవాబ్ తదితర నాయకులు పాల్గొని గద్దర్ సేవలను స్మరించుకున్నారు. గద్దర్ ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడిన యోధుడిగా, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని నాయకులు అన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**చొప్పదండి, ఆగస్టు 6 ( ప్రజా జ్యోతి):**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చొప్పదండి మండలం ఆర్నకొండ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా నివాళు లర్పించారు. ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలంగాణ పట్ల ప్రొఫెసర్ దార్శణికతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్, రాజమౌళి, హరిత తదితరులు పాల్గొన్నారు.

# 50 కేజీల బియ్యం వితరణ



కొనరావుపేట: ఆగస్టు.6(ప్రజా జ్యోతి)

మండలంలోని పల్లిమక్తా గ్రామానికి చెందిన మోకనపెల్లి లక్ష్మీ నరసయ్య ఇటీవలే మృతి చెందడాంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలుపగా తక్షణ సహాయం కింద బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు ఇందులో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిద్రవేణి ప్రభాకర్ వాసంపెల్లి శ్రీనివాస్ అలిపిరి ఆనందం యాదరవేణి శ్రీనివాస్ ఎనగంటి మల్లేశం పరశు రాములు కిషన్ జాన్ లక్ష్మణ్ చింతకుంట శ్రీనివాస్ రాములు తదితరులు ఉన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):

ఎల్లారెడ్డిపేట కేంద్రంలో తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడిగా, తెలంగాణ ఉద్యమంలో గుర్తింపు పొందిన మానవతావాది, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.జయంతి సభలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మణరావు మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి జయశంకర్ గారు మార్గదర్శకుడయ్యారు. అనేక రంగాల్లో ఆయన చూపిన అంకితభావం, స్ఫూర్తి, సేవలు ఎప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండారపు కృష్ణారెడ్డి, వరుస కృష్ణహరి, నమలికొండ శ్రీనివాస్, బాలరాజ్, నర్సాగౌడ్, జబ్బర్, నరసింహారెడ్డి, ఆకుల మురళీమోహన్ గౌడ్, మందాటిరాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బీసీ సదస్సుకు తరలివెళ్లిన సింగరేణి బీసీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు



రామగిరి, ఆగస్ట్ 06 (ప్రజాజ్యోతి) :

ఈ నెల 7న న్యూఢిల్లీ లో నిర్వహించనున్న అఖిల భారత బీసీ ఉద్యోగులు, మేధావుల సదస్సులో పాల్గొనడానికి సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున పలువురు మంగళవారం ఢిల్లీకి బయలుదేరారు. వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పెంచాల తిరుపతి, కోలా శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ సభ్యులు దేవా శ్రీనివాస్, %=+%3 ఏరియా జనరల్ సెక్రటరీ నాగేల్లి సాంబయ్య, ఆర్జీ-1ఏరియా వైస్ ప్రెసిడెంట్ నూనె శ్రీనివాస్ లు ఈ పాల్గొననున్నారు. బీసీల హక్కులు, ఉద్యోగాలలో వాటా, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చ జరగనుంది.

# దమ్ముంటే...కాంగ్రెస్ పార్టీ బీసీని ప్రధానిగా ప్రకటించాలి

**తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీలో డ్రామా - బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు**

**2శాతం రిజర్వేషన్లకు పూర్తి మద్దతునిస్తాం - రాష్ట్రంలో యూరియా కొరత లేదు**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు**



గోదావరిఖని , ఆగస్టు 6(ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే బీసీని ప్రధానిగా ప్రకటించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు సవాల్ విసిరారు.బుధవారం గోదావరిఖని లోని బిజెపి నాయకులు బల్మూరి అమరేందర్ రావు నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ముఖ్యమంత్రి ధర్నా పేరు తో ఢిల్లీలో బీసీ రిజర్వేషన్లపై డ్రామాలు చేస్తున్నారని ఆక్షేపించారు.బీసీ బిల్లును,ఆర్డినెన్స్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఇపుడు బిజెపి అడ్డుపడుతుందని అబాండాలు మోపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.42 శాతం లో 10శాతం ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్డినెన్స్ తెచ్చే ముందు 10శాతం ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తామని ఎందుకు చెప్పలేదని రామచందర్ రావు ప్రశ్నించారు.ఆర్టికల్ 54,64 ప్రకారం ముస్లింలకు విద్యా,ఉద్యోగాలలో 10 శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చునని,రాజకీయంగా మాత్రం రిజర్వేషన్లు లేవని గుర్తు చేశారు.హైదరాబాద్ ఎన్నికలలో 50 శాతంలో 35శాతం ఎంఐఎం పార్టీకి సీట్లు కేటాయించడంలో ఆంతర్యం అని ప్రశ్నించారు.1956 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో బీసీ ముఖ్యమంత్రి చేయని హస్తం పార్టీ ఇప్పుడు బీసీ రిజర్వేషన్ పేరుతో కొత్తరాగం పాడుతుందని ఎద్దేవా చేశారు.పలు సందర్భాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ ఇవ్వకుంటే మాట్లాడని ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రధానమంత్రి ఇవ్వడం లేదని మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.దేశంలో,రాష్ట్రంలో యూరియా కొరత లేదని,ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ తమ పార్టీని బదనాం చేయడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు.యూరియా కొరత ఉందని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.విలేకరుల ఈ సమావేశంలో పార్టీ నాయకులు కర్ర సంజీవరెడ్డి,కాసిపేట లింగయ్య,ఎస్. కుమార్,బల్మూరి వనిత,అమరేందర్ రావు,కందుల సంధ్యారాణి,సోమారపు లావణ్య,వెంకటేష్ నేత,సుల్వ లక్ష్మి నర్సయ్య,రావు రాజేందర్,మహా వాది రామన్న,జక్కుల నరహరి,కోమల్ల మహేష్ పాల్గొన్నారు.

## కేజీబీవీ నీ తనిఖీ చేసిన ఎంపీడీవో శైలజారాణి



రామగిరి, ఆగస్ట్ 06 (ప్రజాజ్యోతి) :

రామగిరి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను బుధవారం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శైలజా రాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ కలిసి తనిఖీ చేశారు. విద్యాలయంలోని వసతి గృహంలో గల కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, టాయిలెట్లు శుభ్రంగా నిర్వహిస్తున్న పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థినీల పడకగదులు, వసతి ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలను పాఠశాల సిబ్బందికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీజనల్ జ్వరాలు, వైరల్ ఫీవర్లు, అంటు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ ప్రదీప్ విద్యార్థులందరికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ మంజుల, ఉపాధ్యాయురాళ్ళు, ఆరోగ్య సిబ్బంది, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో బేగంపేట యువకుడికి రూ.50 వేల ఎల్ఓసీ మంజూరు

రామగిరి, ఆగస్ట్ 06 (ప్రజాజ్యోతి) :



మంథని నియోజకవర్గంలోని రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన నక్క నరేష్ అనే యువకుడు అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల భారంతో బాధపడుతున్న ఆయన కుటుంబం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశ్రయించగా, మంత్రి వెంటనే స్పందించి రూ.50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ను సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయించారు. మంజూరైన ఈ ఎల్ఓసీను హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి ఆసుపత్రి సహాయకుల ద్వారా నక్క నరేష్ కుటుంబానికి అందజేశారు. వైద్యానికి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకు నరేష్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నత్త నడకన సాగుతున్న కాజ్వే పనులు ప్రయాణికులకు తప్పని తిప్పలు

కోనరావుపేట:ఆగస్టు.6(ప్రజా జ్యోతి)



కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై చేపట్టిన కల్వర్టు నిర్మాణం నత్తనడకన సాగుతుందని బిజెపి జిల్లా నాయకుడు గొట్టె రామచంద్రం ఆరోపించారు. బుధవారం బిజెపి నాయకులతో కలిసి కల్వర్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత ఐదు రోజుల క్రితం పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ పనుల్లో నిర్లక్ష్యం వహించడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రయాణికులు ప్రజలు రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు జింక వెంకటి, జవ్వాజి తిరుపతి గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా తప్పిన ప్రమాదం

కోనరావుపేట :ఆగస్టు.6(ప్రజా జ్యోతి)



కోనరావుపేట మండలం ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన తాడూరు సాయికుమార్ చెందిన ఇసుక ట్రాక్టర్ కోనరావుపేట శివారులోని నిమ్మపెల్లి క్రాస్ రోడ్డు వద్ద బోల్తా పడింది. వెంకట్రావుపేట మూలవాగు నుండి ఇసుకను తరలిస్తున్న క్రమంలో కోనరావుపేట బైపాస్ రోడ్డు నుండి వెళ్తుండగా మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించడంతో ట్రాక్టర్ ఇసుకలోడుతో బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాక్టర్లను అతివేగంతో నడపవద్దని నెమ్మదిగా వెళ్లాలని ఎస్సై ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఎవరైనా అతివేగంతో వెళితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొ. ఆచార్య జయశంకర్ జయంతి ఘనంగా వేడుకలు



**జగిత్యాల,ఆగస్టు 6, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొ. ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ప్రొ. జయశంకర్ జయంతిని పురస్కరించుకోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమములో ముందుగా డిపిఓ కార్యాలయ ఏవో శశికళా ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది ప్రొ. జయశంకర్ చిత్రపటం వద్ద పూలను వుంచి తమ నివాళులను ఆర్పించారు. నూకపెల్లి సరస్వతిమాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలుపసుపు అలంకారంలో అమ్మవారి దర్శనం చిన్నపిల్లలకుఅక్షరాబ్యాసాలు ,

## నూకపెల్లి సరస్వతిమాత ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు

**పసుపు అలంకారంలో అమ్మవారి దర్శనం**

**చిన్నపిల్లలకుఅక్షరాబ్యాసాలు ,అన్న ప్రాసన ,అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**జగిత్యాల, ఆగస్ట్06,ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లాలోని నూకపెల్లి అర్బన్ కాలనీలో కోలువై ఉన్న సరస్వతి దేవి ఆలయంలో శ్రావణమాస పూజలు భక్తులచే ఘనంగా నిర్వహించారు అమ్మవారి ఆలయ అర్చకులు కేతారాజు లక్ష్మీ నరసింహ రాజు వారి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు పూజల్లో భాగంగా ఉదయం 6 గం లకు సుప్రభాతం సేవ నిర్వహించి తదుపరి అమ్మవారిని 20కిలోల పసుపుతో అలంకారం చేసి భక్తులకు దర్శనమిచ్చారు 9గంలకు భక్తులచే సరస్వతి హెూమం నిర్వహించారు తదుపరిచిన్న పిల్లలకుఅక్షరాబ్యాసం ,అన్న ప్రాసన కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు మద్యాహన్నం 12 గం లకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో సుమారు 300మంది భక్తులకు పైగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బండారి కమలాకర్ రావు బండారి వేణుగోపాల్ రావు, ఏలిమిల్ల సత్తయ్య,గంప రాములు, బోనగిరి సురేష్, ఏల్లాల రాంగోపాల్ రెడ్డి, బండారి దివాకర్ రావు, ఓగులపు గంగమల్లు ,చకినంప్రసాద్, బాపురెడ్డి,నిమిషకవి దశరథ%శీ% మరియు ఆలయ కమిటీ భక్తులుపాల్గొన్నారు

# ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు

**ొప్పదండి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):**
ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని పలువురు పేర్కొన్నారు. "ప్రజాస్వామ్యంలో ఓటర్ల పాత్ర" అనే అంశంపై పలువురి అభిప్రాయాలను "ప్రజాజ్యోతి" తెలుసుకోగా వార్డు మెంబర్ నుంచి పార్లమెంటు సభ్యులు దాకా తమకున్న ఓటు ఆయుధంతో పలువురు నాయకులను నియమించేది ప్రజలేనని అన్నారు. తద్వారా వ్యవస్థలన్ని నడుస్తున్నాయని ప్రజలను మించిన వాడు "ఎవడు" లేడని తగిన సమయంలో ప్రజలు కొందరు నాయకులకు ఓటు తోనే "గుడ్డలూడదీసినట్లు"గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రజలు ఓట్లు వేసేది తమకు సేవ చేయడానికి కానీ తమపై పెత్తనం చెలాయించడానికి కాదని గుర్తుంచుకోవాలని పలువురు వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు వంగి వంగి దండాలు పెట్టి గెలిచిన తర్వాత ఆధిపత్యం చెలాయించడం కొందరు నాయకులకు అలవాటైందని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న ఎన్టీఆర్ మాటలు ప్రజాస్వామ్యంలో ఉన్న నాయకులకు స్ఫూర్తి కలిగించాలి. కన్ను మిన్ను గానక ప్రవర్తిస్తే ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో మహామహులను మట్టి కరిపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తాము సేవ చేసే విధానాన్ని ప్రజలకు తెలియపరచడంలో తప్పులేదు కానీ ప్రజలను బెదిరించి తమ దారిలోకి తెచ్చుకోవాలని చూడడం సమంజసం కాదు. ప్రస్తుత కాలంలో కళ్ళముందు కనబడుతున్న గౌరవనీయ గుమ్మడి నరసయ్య లాంటి ఆదర్శనీయ, అద్భుతమైన నాయకులను ప్రస్తుత తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజకీయాల్లో జోకుడు, భజనకు ప్రాధాన్యత పెరిగిందని, చదువు ఉన్నా సంస్కారం లేని "తప్పుడు కొడుకుల" వల్ల రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు పదవి, అధికారంలో ఉంటే వారికి బాకా ఊది పబ్బం గడుపుకునేవారు ఎక్కువయ్యారని ప్రజలు విమర్శించారు. ప్రజాస్వామ్యం ఏ ఒక్కరి అబ్బ సొత్తు.. అమ్మ సొత్తు.. కాదని అందరి సొత్తు.. అని ప్రజాస్వామ్యంలో అంతిమంగా ప్రజలే ప్రభువులని పలువురు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో గుడ్డలూడదీసి కొడతాం.. వాడు వీడు.. వాడమ్మ సొత్త.. అబ్బ సొత్తా.. అలాంటి మాటలు సరికావని అన్నారు. అయితే నాయకులు, వారి అనుచర భజన బృందాలు ఉపయోగిస్తున్న భాషలోనే తమ అభిప్రాయాలు తెలియజేశామన్నారు. ఇదే భాష పునరావృత్తమైతే ప్రజలు కూడా నాయకులపై అదే భాష ఉపయోగిస్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. నాయకులు ఈ భాష ఉపయోగించవచ్చని రాజ్యాంగంలో ఎక్కడ ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ రాష్ట్ర స్వాప్నికులు " ప్రొఫెసర్ జయశంకర్ " జయంతి వేడుకలు

## ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి



**ఇల్లందకుంట,ఆగస్టు06 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్, ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి ని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి, గాయకుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని తెలంగాణ చైతన్యానికి ప్రత్యేక గద్దర్ అని అణగారిన వర్గాల పోరాట స్ఫూర్తిగా పాట రూపంలో విలుగొందిన గొప్ప మహనీయుడు గద్దర్ అని అన్నారు.. ఆనాటి ఉద్యమ కాలంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా ప్రజలను ఉద్యమం దిశగా చైతన్యం చేసే దిశగా, రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలను, ఎత్తుగడలను అమలు చేసే దిశగా,ప్రారంభించిన మలి దశ ఉద్యమ పోరాటంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన స్ఫూర్తి మరువలేనిది అన్నారు. ప్రజలు చేపట్టిన ఉద్యమ కార్యాచరణకు అనుగుణమైన దిశగా వారిచ్చిన సలహాలు, సూచనలు, ఉద్యమంలో కొండంత ధైర్యాన్ని అందించాయని నాయకులు కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, తన ఆశయాలకు అనుగుణంగా సాగించి, దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నిజం చేస్తూ, వారి స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా మాత్రమే వారికి మనం అందించే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి,మండల అధ్యక్షుడు రావుల రాజా బాబు,రాజీర ం,రాజయ్యా,సమ్మిరెడ్డి, మల్లారెడ్డి,వైకుంతం,సారయ్యు,బూమ్ రెడ్డి,చిరంజీవి,తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాలి

**పేదల భూమి, బుక్తి, విముక్తికి పాటను తూటాగా మార్చిన పోరాడిన గద్దర్**

**మహనీయుల స్ఫూర్తితో నేటి ప్రజలు, యువత ముందుకు సాగాలి**

**రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 6**: తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ,భూమి, పేదలకు భూమి బుక్తి, విముక్తికి తన పాటను తూటాగా మార్చి పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న,సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ లు అన్నారు. ఈ మేరకు బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి, ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధ వర్ధంతిలను పురస్కరించుకుని సమతా సైనిక దళ్ ఆధ్వరంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు. అనంతరం మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉందన్నారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా' అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉ న్నత కొలువులవైపు దృష్టిసారించకుం డా ప్రతి ఒకరికీ కూడు, గూడు, నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్య పర్చారని పేరొన్నారు. ప్రత్యేక తెలంగాణ కొరకు పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తుచేశారు. నేటి యువత మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమత గ్రంధాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీలనగేష్, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# గుండెల్లో కదిలే శోకం గుండెనే ఆపేస్తుంది!



జగిత్యాల,ఆగస్టు 6, (ప్రజాజ్యోతి) మనిషి జీవితంలో విషాదం అనేది తప్పనిసరి భాగం. కానీ ఆ విషాదాన్ని ఎలా ఎదుర్కొంటాము అన్నది ఆయుష్షుపైనా ప్రభావం చూపే అంశంగా మారిందని తాజా పరిశోధనలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. మన ఆత్మీయులు ఈ లోకాన్ని విడిచినపుడు మనం బాధపడడం సహజం. ఇది మనసును తాకే విషాదం. కానీ ఈ బాధను మనసులో పాతుకుపోయేలా తలచుకుంటూ, దీర్ఘకాలం దాన్నే భుజాల మీద మోస్తూ జీవించడం %-% మన ఆరోగ్యాన్ని, ఆయువును ప్రమాదంలో పడేస్తున్నదన్న నిజాన్ని మర్చిపోవద్దు.తాజాగా వెలుగులోకి వచ్చిన పరిశోధనల ప్రకారం, దివంగత కుటుంబ సభ్యుల విషయాన్ని సంవత్సరాల తరబడి మరిచిపోలేక తీవ్ర మనోవేదనలో ఉండే వారు, పదేళ్ల వ్యవధిలో మరణించే ప్రమాదం సాధారణ వ్యక్తుల కంటే 88 శాతం ఎక్కువగా ఉంటుందని తేలింది. అంతేకాదు, మానసిక ఆరోగ్యానికి సంబంధించి తీవ్రమైన ప్రభావాలు కలుగుతూ ఉంటాయని, వీరు మానసిక రోగాల బారిన పడే అవకాశం సుమారు మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిసింది.మన దేశపు సనాతన ధర్మంలో కూడా భావోద్వేగాల నియంత్రణకు ప్రాధాన్యత ఇచ్చారు. "శోకం న శోచ్యం శోచితవ్యః" అని భగవద్గీతలో చెప్పబడినట్టు %-% శోకాన్ని ఆలంబనగా తీసుకోవడం ద్వారా మనసు కుంగిపోతుందని, అది ఆత్మను దుఃఖంలో నిమగ్నం చేస్తుందని వివేకభరిత సందేశం ఉంది. ఇది కేవలం ధార్మిక సిద్ధాంతం మాత్రమే కాదు, ఆధునిక వైజ్ఞానిక పరిశోధనలు కూడా ఇప్పుడు దీన్ని సమర్థిస్తున్నాయి.ఎక్కువగా బాధపడే వ్యక్తులు తరచూ మానసిక వైద్యుల చుట్టూ తిరుగుతూ ఉంటారు. ఇది ఓ సూచిక. ఆ వ్యక్తి మానసిక ఆరోగ్యంలో లోపం ఏర్పడే దశలో ఉన్నట్టు ఇది తెలియజేస్తుంది. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, తీవ్ర డిప్రెషన్, ఆత్మహత్య ఆలోచనలు %-% ఇవన్నీ అతివిచారంతో ముడిపడి ఉంటాయని గతంలో చేసిన పలు అధ్యయనాలు కూడా వెల్లడించాయి.ఈ నేపథ్యంలో వైద్యులు, మానసిక నిపుణులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి బాధలో మునిగిపోయిన వ్యక్తిని గమనించాలి. అతని ఆలోచనా విధానంలో మార్పులు వచ్చాయా? అతడు సాధారణంగా ఉండటం లేదా? అతని మాటలు, నడవడిక, భవిష్యత్‌పై దృష్టిలో అసాధారణత ఉందా? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలి. ముందుగా చిన్నచిన్న లక్షణాలే పెద్ద ముప్పుకు సంకేతాలవుతాయి. ఈ సమయంలో మానసిక సహాయం, సైకాలజికల్ కౌన్సిలింగ్, ధ్యానం వంటి మార్గాలు అతని మనసును క్షేమంగా నిలబెట్టే పనిలో ఉపకరిస్తాయి.అంతేకాదు, మన సంస్కృతిలోని శోక ప్రక్రియ %-% అంత్యక్రియలు, పదకొండు, శ్రాద్ధాలు %-% ఇవన్నీ కూడా మానవ మనసులోని బాధను నియంత్రించే విధానాలుగా రూపొందించబడ్డాయి. ఇవి శాస్త్రీయంగా సమర్థవంతమైన శోక నిర్వాహన పద్ధతులే. కానీ ఈ అనుసంధానాన్ని మరిచి, మన శోకాన్ని మనసులోనే దాచుకుంటూ రోజుకోసారి కన్నీటి మడుగులో మునిగితే, అది మనిషిని మానసిక రుగ్మతల వైపు నడిపిస్తుంది. ఇక్కడే జాగ్రత్త అవసరం.ఒక విషయం మనం గుర్తించాలి %-% మనం ఎవరినైనా కోల్పోతే వారి జ్ఞాపకాలు మన మనసును వెంటాడతాయి. అయితే ఆ జ్ఞాపకాల్లో ప్రేమను, స్ఫూర్తిని నిలుపుకోవడం అవసరం. వారు మన జీవితంలో ఉన్నంతకాలం ఇచ్చిన విలువలు, పాఠాలు, ప్రేమను మన జీవితంలో కొనసాగించాలంటే మనం ఆరోగ్యంగా ఉండాలి. మన ఆరోగ్యమే వారికిచ్చే నిజమైన నివాళిగా మారాలి.ఈ సందర్భంగా ఒక చక్కటి సూక్తి గుర్తుచేసుకోవాలి "బాధలో బిగుసుకుపోవడం బలహీనత కాదు.బీ కానీ బాధను అధిగమించి జీవితం సాగించడమే నిజమైన శక్తి."అందువల్ల, ఎవరు విచారంలో మునిగిపోయినా, వారిని ఒంటరిగా వదలకండి. వారితో మాట్లాడండి. వారిని బలం ఇచ్చే మాటలతో ఊరట కలిగించండి. అవసరమైతే నిపుణుల సలహా తీసి, మానసిక ఆరోగ్య పరిరక్షణకు సహాయం చేయండి. మనసును మెల్లగా వెలుగులోకి తేవడంలో అందరం భాగస్వాములమవ్వాలి.ఈ కథనం ద్వారా ప్రజలకు ఒక స్పష్టమైన సందేశం ఇవ్వదలచుకున్నాం %-%"బాధను మనసులో తాళలేసి పెట్టుకుంటే ఆయుష్ము తాళం పడుతుంది. బాధను తలచుకొని జీవితాన్ని కొనసాగించడమే నిజమైన బుద్ధిమంతుల గుణం."మన హృదయాలను బాధల్లో పాతుకుపోయే బదులు, బాధల్ని జీవిత పాఠాలుగా మార్చుకోవడం నేర్చుకుందాం.

# బోడ నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**వివిరావుపేట్ గల్ఫ్ సంఘం తరపున నవీన్ కుటుంబానికి రూ.11వేల ఆర్థిక సహాయం**



మల్లాపూర్ ఆగస్టు 06,(ప్రజాజ్యోతి): మండలంలోని గొర్రెపల్లి గ్రామానికి చెందిన బోడ నవీన్ గల్ఫ్ బాట బట్టి దుబాయిలో కొన్ని సంవత్సరాలుగా కూలీ పని చేసి స్వదేశానికి వచ్చి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స నిమిత్తం ఐదు లక్షలు అవుతయని డాక్టర్లు తెలిపిన విషయం తెలుసుకున్న వి.వి రావుపేట్ గల్ఫ్ సంఘం ఆర్థిక సహాయం అందజేసి ఉదరత చాటుకున్నారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల సంఘం వివి రాఘవపేట్ గ్రామ అధ్యక్షుడు పెనుకుల అశోక్ మాట్లాడుతూ గ్రామంలో గల్ఫ్ కార్మికులు ఏదైనా సమస్యలు తలెత్తితే వారికి సహాయం అందించేందుకు గల్ఫ్ కార్మికుల సంఘం ఏర్పడిందని పేర్కొన్నారు. అదేవిధంగా తమ గ్రామానికి పక్కన ఉన్న గొర్రెపల్లి గ్రామంలో గల్ఫ్ కార్మికుడు బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న గల్ఫ్ సంఘం తరపున రూ 11వేల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. పొట్టకూటికోసం పరాయి దేశం వెళ్లిన కార్మికుడి కి సహాయం అందించాలని, బోడ నవీన్ పరిస్థితి విషమంగా ఉందని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెనుకుల అశోక్,ఆరెల్లి మహేష్,మచ్చర్ల రఘుపతి,నారాయణ గౌడ్,పోతు రఘు,నలిమేలా ప్రసాద్,పెనుకుల మలేష్,రాజేందర్,గూగులోతు శ్రీకాంత్,రోద్డ రాజశేఖర్, మెండె ప్రవీణ్,లింగాల గణేష్,ఆకుల రఘు,విశాల్,దబ్బిడి రవి,గుడుగుల శ్రీను,రోద్డ సురేందర్,ముత్కల వెంకటేష్,శ్రీధర్, సంద స్వామి,కొత్తపల్లి రాజశేఖర్, సంగ మహేష్, రాజేష్, మిట్టపల్లి శ్రీనివాస్,ఓలాల మల్లేష్,జోగులా హరీష్,సామాజిక సేవకులుకొడిమ్యాల రవి,మీనుగు చంద్రశేఖర్, మోత్కూరి రాజేందర్ గౌడ్, పెనుకుల మల్లేష్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల, ఆగస్ట్ 06, (ప్రజాజ్యోతి) జగిత్యాల పట్టణం లో 2025 ఆగస్ట్ 07 గురువారం రోజున ఉదయం 09:00 గంటల నుండి 11:00 గంటల వరకు జగిత్యాల పట్టణ పరిధిలోని జగిత్యాల టౌన్ 2 సెక్షన్ పరిధిలోని నూతన ట్రాన్స్‌ఫార్మర్ పనుల దృష్ట్యా మోతే రోడ్ , మోతే చౌరస్తా, చిలుకవాడ, జమ్మిగద్దె, అశోక్ నగర్,దేవి శ్రీ గార్డెన్ వెనుక వైపు మరియు బై పాస్ రోడ్ , తహసిల్ చౌరస్తా, గాయత్రి బ్యాంక్ ఏరియా, బుక్కవాడ, మార్కెట్ రోడ్, మోచి బజార్, కస్తూరి స్ట్రీట్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును అని విద్యుత్ శాఖ డిఈఈఓపి గంగారాం తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు

# బీసీ రిజర్వేషన్ల అమలుపై నిరాహార దీక్ష




కొడిమ్యాల,ఆగస్ట్ 06,(ప్రజాజ్యోతి): బీసీలకు 42శాతం అమలు కొరకు మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో సామాజిక కార్యకర్త బింగి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో బల్ల అంజన్న,సలావుద్దీన్,మచ్చ రాజు,భోగ రాకేష్ లతో పాటు పలువురు ఒక్కరోజు బీసీ నిరాహార దీక్ష చేపట్టారు.ఈ దీక్షకు కుల,మతాల,పార్టీలకతీతంగా దీక్షకు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ మాట్లాడుతూ కేవలం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు మాత్రమే సమన్యాయం జరుగుతుందని,సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టారని తెలిపారు.42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడంతోనే విద్య,వైద్యం,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో అభివృద్ధి ఉంటుందని అన్ని పార్టీల ఏకైక మంత్రం బీసీ ఉద్యమమేనని అన్నారు.

# ఘనంగా జయశంకర్ సర్ జయంతి



కొడిమ్యాల,ఆగస్ట్ 06,(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఉద్యమ సిద్ధాంత కర్త,ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రొఫెసర్ జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బండ్ల భాస్కర్,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు రాఖీ వేడుకలు



కొడిమ్యాల,ఆగస్ట్ 06,(ప్రజాజ్యోతి): మండలం నాచుపల్లి, హిమ్మత్రావుపేట,రాంసాగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాబు,అనిల్ పాల్గొన్నారు.

# మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మల్లాపూర్ ఆగస్టు 06,ప్రజాజ్యోతి:



మండలంలోని మొగిలిపేట్ గ్రామానికి చెందిన బొల్లి అరుణ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న 2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థులందరు అరుణ్ కుమార్ కుటుంబానికి అండగా ఉండలనే ఉద్దేశ్యంతో ఆ కుటుంబాన్ని పరమార్శించి రూ.45500 ఆర్థిక సహాయం అందజేసి ఉదరత చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న మాతోటి మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

కొడిమ్యాల,ఆగస్ట్ 06,(ప్రజాజ్యోతి):



అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకున్నట్లు తహసీల్దార్ కిరణ్ తెలిపారు .కొడిమ్యాల మండలంలోని నమిలికొండ గ్రామశివారులో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం అందగా రెవిన్యూ అధికారులు టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.కాగా పట్టుకున్న టిప్పర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.అయితే మండలంలో గత కొద్ది నెలలుగా అక్రమ మట్టి దందా విచ్చలవిడిగా కొనసాగు తుందని ఆయా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .పలుసార్లు సంబంధిత అధికారులకు సమాచారం అందించిన పట్టించుకోవడం లేదని,వాహనదారులు ఇందిరమ్మ ఇల్లు పేర్లు చెప్పి అక్రమ దందాకు తెరలేపుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మండలంలో వివిధ గ్రామాలలో అక్రమంగా మట్టి తరలింపు చర్యలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## అలవాటు పడిన నేరస్తుడిని అరెస్టు చేసి జైలుకు తరలించిన జగిత్యాల టౌన్ పోలీస్




జగిత్యాల,ఆగస్టు 6, (ప్రజాజ్యోతి)

నేరస్థుడు అత్తినేని చంద్ర మోహన్ అలియాస్ చందు తండ్రి సత్యయ్య, వ:29 సం:లు, కులము: మున్నురుకాపు నివాసి అయోధ్య, రాయికల్ మండలం, ప్రస్తుతం రాయికల్ అను అతన్ని జగిత్యాల లోని శంకులపల్లి ఎల్ల బొమ్మ వద్ద 2025 ఆగస్టు 6 రోజున మధ్యాహ్నం వాహన తనికిలో పట్టుకుని పంచుల సమక్షం లో విచారించగా గతంలో దొంగతనానికి పాల్పడిన కేసులలో ఏడు కేసులలో దొంగతనంలను ఒప్పుకొని అతను యొక్క వద్ద నుండి బంగారు నగలు అందాద 16 తులాలు ఏడు గ్రాముల వెండి ఒక ద్వి చక్ర వాహనం రికవరీ చేసి అరెస్ట్ చేసి జగిత్యాల పోలీస్ స్టేషన్ను తీసుకువచ్చి అతనిని రిమాండ్ నిమిత్తం జగిత్యాల కోర్టుకు పంపి జైలుకు తరలించినైనది అని పట్టణ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్ తెలియపరిచినారు. నేరస్థుడు అక్కినేని చందు అలవాటు పడిన నేరస్థుడు రాయికల్ పోలీస్ స్టేషన్లో ఇతని పేరు మీద డిసి షీట్ కూడా ఉన్నది. గతంలో 2017 సంవత్సరంలో కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఇతని మీద పీడీ యాక్ట్ నమోదు చేయబడి ఉన్నది ఇప్పటి వరకు ఇతని మీద దాదాపు 30 కేసుల వరకు నమోదయి ఉన్నవని పోలీసులు తెలిపారు.


# రామప్ప దేవాదుల నీటిని గణప సముద్రానికి తరలించాలి

**ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**

గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 06



రామప్ప నుండి దేవాదుల నీటిని గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నీటి మట్టాన్ని బి ఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో సరైన వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుతం సరస్సులో కేవలం 15 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉందని ప్రతిరోజు మిషన్ భగీరథ పథకం ద్వారా నాలుగు మండలాలకు నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ వర్షాకాలం సీజన్ లో ఇప్పటివరకు భారీ వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అడపాదడప పడ్డ వర్షాలకు రైతులు నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిమట్టం కనీసం 15 రోజులకు కూడా సరిపోయే పరిస్థితి లేదని ఇప్పటికే రైతాంగం వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి మరి నాట్లు వేసి నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందన్నారు. రైతుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దేవాదుల నీటిని రామప్ప సరస్సు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూపాలపల్లి మాజీ కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మందల అశోక్ రెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, బైరగాని కుమార్ స్వామి,కట్ల శంకరయ్య, గాజర్ల చింటూ గౌడ్, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమహిళా శక్తి ఎందరో మహిళలకు స్వయం ప్రతిపత్తి

**ఆర్థిక భరోసా కల్పిస్తున్న వనిత టీ స్టాల్ : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) :



కోటి మంది మహిళామణులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.కలెక్టరెట్ ముందు కళ్యాణి స్వయం సహాయక సంఘానికి చెందిన మంజుల అనే మహిళ 2 లక్షల ఋణం తో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. కలెక్టర్ స్వయంగా స్టవ్ వెలిగించి పాలు పెట్టి వ్యాపారం బాగా జరగాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం డిఆర్ డిఏ పీడీ, ఎల్ డిఎం, మున్సిపల్ కమిషనర్, బ్యాంక్ అధికారులతో కలిసి కలెక్టర్ టీ తాగి రుచికరంగా ఉందని చాలా బాగుందని ఎస్ హెచ్ జి మెంబర్ మంజుల ను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఎందరో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని మహిళలను విజయవంతమైన వ్యవస్థాపకులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏ ఒక్క మహిళ ఎవరిపైన ఆధారపడకుండా మహిళామణుల స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. ఇప్పటి వరకు ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ ద్వారా దాదాపు రోజు మూడు వేల రూపాయల ఆదాయాన్ని మహిళలు పొందుతున్నారన్నారు. వనిత టీ స్టాల్ లో కేవలం టీ అమ్మకం ఒక్కటే కాదని డిమాండ్ కు తగ్గట్టుగా చేతి ఉత్పత్తుల అమ్మకం, భోజనం, ప్రజలకు అవసరమైన వస్తువుల అమ్మకాలు కూడా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమం లో ఏపిడి, డీపీఎం, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**గణపురం మండల మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్**

గణపురం ప్రజా జ్యోతి ఆగస్టు 06



భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణరావు ఆదేశానుసారం నగరంపల్లి గ్రామానికి చెందిన శ్రీ ముత్యం ప్రమీల- కొమురయ్య దంపతుల మనమరాలు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ శ్రీ విడిదినేని అశోక్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్ ,మాజీ సర్పంచ్ లు వంగ రవి,ఆలూరు కుమార్ స్వామి, నాయకులు భాష బోయిన మల్లికార్జున్, ముత్యం లింగయ్య తదితరులు పాల్గొన్నార.